

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 1 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 5

## తెలంగాణలో అంగన్వాడీలు

# దేశానికి ఆదర్శంగా నిలవాలి

- ఉన్నతాధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవాలి
- క్షేత్రస్థాయి సందర్శనలు తప్పనిసరి
- నాణ్యమైన విద్య బోధనలో రాజీ పడొద్దు
- ఆదర్శ గ్రామాలుగా తెలంగాణ పల్లెలు
- బతుకమ్మ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు
- మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



*కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి*

నూతన సిలబస్ విధానం ద్వారా అంగన్వాడిలో పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తూ విజయం సాధిస్తున్న తెలంగాణ అంగన్వాడీలు దేశంలోనే ఆదర్శ అంగన్వాడీలుగా నిలవాలని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.మానకొండూరులో జరిగిన పోషణ ఆరోగ్య జాతరకు హాజరైన మంత్రి సీతక్క అనంతరం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు, మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మానకొండూరులో నిర్వహించిన పోషణ ఆరోగ్య జాతరకు చక్కటి ఆదరణ వచ్చిందని, రాష్ట్రంలోని అన్నిచోట్ల పోషణ ఆరోగ్య జాతకాలు నిర్వహించాలని సూచించారు. కలెక్టర్లు, ఇతర అధికారులు ప్రతి వారంలో 2–3 రోజులు క్షేత్రస్థాయిలో మిగతా 2 లో...

## పాఠశాల బస్సు చక్రాల కింద పడి విద్యార్థిని మృతి



**ముస్తాబాద్ మండల కేంద్రంలోని మహర్షి పాఠశాలలో ఘటన**

**ప్రమాదానికి కారణమైన పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆందోళననా**

**ఇంటి దీపం ఎటు వెళ్ళింది చిన్నారి తల్లి ఆవేదన**

*ముస్తాబాద్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి*

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మహర్షి ప్రైవేట్ పాఠశాలలో యాజమాన్యం నిర్లక్ష్యం మరియు బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వలన నర్సరీ విద్యార్థిని సల్కం మనోజ్ఞ(4) బస్సు చక్రాల కింద పడి మృతి చెందింది.ఉదయం పాఠశాల ఆవరణలో చిన్నారి ఉండగా డ్రైవర్ గమనించక బస్సును రివర్స్ తీయగా విద్యార్థిని తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది.అయితే పాఠశాల కరస్పాండెంట్ విదేశాలలో ఉన్నారని స్కూలు నిర్వహణను పట్టించుకోకపోవడం వలన ఈ దారుణం జరిగిందని చిన్నారి బంధువులు ఆరోపించారు.చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని నామాపూర్ గ్రామస్తులు మరియు విద్యార్థి

మిగతా 2 లో...



# రైతుల సహకారంతోనే సంఘాల అభివృద్ధి

**రైతులు పండించిన ప్రతి గింజను కొనే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**

**రైతు కూలీలకు సైతం నెలకు వెయ్యి రూపాయలు అందించే బాధ్యత మాదే..**

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

*సుల్తానాబాద్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి*

సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 129వ సర్వసభ్య సమావేశం సింగిల్ విండో చైర్మన్ లు శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షతన చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 129వ సర్వసభ్య సమావేశం సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు అధ్యక్షత నిర్వహించిన సమావేశానికి కెడిసిసి బ్యాంక్ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు గారితో కలిసి సోమవారం రోజున ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సహకార సంఘాల సభ్యులకు అధికారులకు పలు సూచనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు అంతకు ముందు చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం, మియాపూర్ గ్రామంలో ఆ ప్రాంత రైతుల కోసం నూతనంగా నిర్మించిన గోదాం ను కేడీసీసీ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు గారితో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..గత 10 సంవత్సరాల పాలనలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని అన్నారు. రైతుల బాధలు పట్టించుకోలేదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు లక్ష రూపాయల రుణమాఫీ చేయని

మిగతా 2 లో...

## మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ మారథాన్ ను విజయవంతం చేయండి

### అక్టోబర్ 2 నేషనల్ యాంటీ డ్రగ్ డే
### సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవేర్నెస్ ర్యాలీ
### ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకూస్



**జమ్మికుంట, సెప్టెంబర్30 (ప్రజా జ్యోతి):** జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని అక్టోబర్ 2న సాహితీ ఫౌండేషన్ (ఎన్జిఓ ) చైర్మన్ శ్రీరాముల కుమార్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకుస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ ర్యాలీ ని చేపట్టనున్నట్లు కోఆర్డినేటర్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ప్రధానమైన సమస్య మాదకద్రవ్యాల బారిన పడి యువత చెడిపోతున్నారని, బంగారు లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని సమాజంలో దేనికి ఉపయోగపడని వ్యక్తులుగా తయారవుతున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా హుజురాబాద్ పట్టణంలో అవేర్నెస్ ర్యాలీ వ్యవసాయ మార్కెట్ దగ్గర నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా పాత ఎల్ఐసి బిల్డింగ్ వరకు బుధవారం ఉదయం 7గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు, పత్రిక మిత్రులు పాల్గొని యువతను చెడు వ్యసనాలకు లోను కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో అంగన్వాడీలు దేశానికి ఆదర్శంగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి...)
తప్పనిసరిగా పర్యటించాలని అన్నారు. అమ్మ మాట – అంగన్ వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలు ముందున్నాయని తెలిపారు.
పిల్లలంతా అంగన్వాడీలకు వచ్చేలాగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.
అంగన్వాడీలో అధునాతన సిలబస్ కూడిన విద్యతోపాటు నాణ్యమైన ఫుడ్ అందిస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.
మారుతున్న కాలానికి అనుగుణంగా అంగన్వాడి టీచర్లు అధునాతన బోధనా పద్ధతులను అవలంబించాలని అన్నారు.
వయోవృద్ధుల ఆశ్రమాల్లో పనిచేస్తున్న వార్డెన్ లో తల్లిలాగా వృద్ధులను ఆదరించాలని అన్నారు.
పిల్లల పట్ల ఎలాంటి ప్రేమ చూపుతామో వృద్ధుల పట్ల అలాగే ప్రవర్తించాలని సూచించారు.
తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్య వహించిన పిల్లలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.
పిల్లలు ఆదరించని తల్లిదండ్రులు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.
దివ్యాంగుల పిల్లల పట్ల ఆశ్రమ పాఠశాలల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గర్భిణీలకు నాణ్యమైన భోజనం అందించడంలో రాజీ పడొద్దని అన్నారు.
సమయం ప్రకారం అంగన్వాడీల్లో పిల్లల ఎత్తులు, బరువులు తూచాలని, బరువు తక్కువ ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.
అంగన్వాడీలకు నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని, కల్తీ సరుకులు పంపిణీ చేసినా, నాణ్యత కొరవడినా కాంట్రాక్టర్ల అనుమతులు వెంటనే రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు.
అధికారులు అంగన్వాడీ కేంద్రాలను విరివిగా సందర్శించాలన్నారు.
అంగన్వాడి కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.
విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు.
ఉన్నతాధికారులు అంగన్వాడి కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో అమలు చేసిన అంగన్వాడీ కేంద్రాల పెయింటింగ్స్, అంగన్వాడిలో నూతన ప్రాథమిక విద్యా విధానం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

**ఆదర్శ గ్రామాలుగా తెలంగాణ పల్లెలు....**

తెలంగాణలోని ప్రతి పల్లె ఆదర్శ గ్రామంగా నిలవాలని ఆ దిశగా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. పంచాయతీ రాజ్ శాఖలో పెండింగ్ బిల్లుల అంశం ముఖ్యమంత్రి దృష్టిలో ఉందని, త్వరలో సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయించాలని, స్థానిక ప్రజాప్రతినిధులు వీటిని పర్యవేక్షించాలని సూచించారు. ఉపాధి హామీ పనులు ఈసారి ఎక్కువ మొత్తంలో సాగాయని, మొన్నటి వరకు వర్షాలు లేకపోవడం తో రైతు కూలీలు పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులకు వచ్చారని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్తులకు ఉపయోగపడే పనులు మాత్రమే నిర్వర్తించాలని ఆదేశించారు. చెక్ డ్యాం, మట్టి రోడ్లు, కాలువల నిర్మాణం లాంటివి ఉపాధి హామీ ద్వారా చేయాలన్నారు. గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ఏ పనిని మొదలుపెట్టాలో నిర్ణయం తీసుకోవాలన్నారు. రెండో తేదీ నాటికి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ముగుస్తున్నందున బతుకమ్మ పనులను ప్రారంభించాలని తెలిపారు. రెండో తేదీ నుండి గ్రామ పంచాయతీలలో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమవుతాయని అందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛత హి కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ అభినందన కార్యక్రమం అక్టోబర్ 4–5 తేదీల్లో హైదరాబాదులో నిర్వహిస్తామన్నారు. ప్రతి అధికారి గ్రామాల్లో పర్యటించాలని ఆదేశించారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్లాస్టిక్ ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. వాటర్ ట్యాంక్ లు 15 రోజులకోసారి తప్పనిసరిగా శుద్ధి చేయాలని అన్నారు. ఈ సమావేశం లో లో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్య నారాయణ, మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, డైరెక్టర్ కాంతి వెస్లీ, గ్రామీణభివృద్ధి కమిషనర్ అనిత రామచంద్రన్, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్, పెద్దపల్లి కలెక్టర్ కోయ హర్ష, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కరీంనగర్ అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సు చక్రాల కింద పడి విద్యార్థిని మృతి




(మొదటి పేజీ తరువాయి...)
సంఘాల నాయకులు పాఠశాల ముందు బైఠాయించి డిమాండ్ చేయగా అక్కడికి చేరుకున్న డీఈవో పాఠశాలను సీజ్ చేసి యాజమాన్యం పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్కడే ఉన్న డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ప్రమాదానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు మరియు చిన్నారి కుటుంబ సభ్యులు డీఈఓ ను పాఠశాలను సీజ్ చేయాలని అంతవరకు పాఠశాల ముందు నుంచి లేవమని ఒత్తిడి చేయడంతో స్టాఫ్ రూమ్ కు తాళం వేసి ఎంఈఓ సంతకంతో కూడిన పేపర్ సీల్ ను వేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ మండలంలో ఇంకా అర్హత లేని పాఠశాలలకు అనుమతులు ఎలా ఇచ్చారని, ఈ క్రమంలో నేకాలువ ఒడ్డు నుంచి బస్సులు ప్రయాణం చేసి పాఠశాలకు వెళ్లే పరిస్థితి ఉన్న నవజ్యోతి ప్రైవేట్ పాఠశాలకు అనుమతులు ఎలా ఇచ్చారని డీఈఓ ను ప్రశ్నించారు. ఏది ఏమైనా ఒక ప్రైవేట్ పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యం మరియు బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వలన ఒక నిండు ప్రాణం బలైపోయింది. చిన్నారి సల్కం మనోజ్ఞ మృతితో నామాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# రైతుల సహకారంతోనే సంఘాల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి...)
ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అని కనీసం రైతుల వడ్డీ మాఫీ చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం బావ బావమరుదులు రాష్ట్ర రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ డిక్లరేషన్ సభలో స్పష్టంగా హామీ ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి చూపించామని కొన్ని సాంకేతిక కారణాల వల్ల అక్కడక్కడ రుణమాఫీ కానీ రైతులకు త్వరలోనే రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాలలో ఎక్కడికైనా వచ్చి నిరూపించే దమ్ముందని పేర్కొన్నారు. కేవలం కల్లబొల్లి మాటలతో కాలం గడిపే వారి మాటలు నమ్మవద్దని పేర్కొన్నారు. రానున్న వర్షా కాలం పంటకు ₹500 రూపాయల బోనస్ ఇచ్చి తీరుతామని పేర్కొన్నారు. గతంలో రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి అనేక ఇబ్బందులు పెట్టి కటింగ్ లు పెట్టిన చరిత్ర మీదని కమిషన్లకు కక్కుర్తి పడిన ప్రభుత్వం మీది అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక్క కిలో కూడా కటింగ్ చేయకుండా




రైతుల వడ్లు కొనుగోలు చేస్తున్నామని రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన ఐదు రోజుల్లోనే తమ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని పేర్కొన్నారు. రైతులను మోసం చేసే పార్టీ తమది కాదని రైతన్నలను రాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రైతులు ఏ పంట పండించిన కొనుగోలు చేస్తామని సన్నరకం దొడ్డురకం అంటూ వంకలు పెట్టే ప్రభుత్వం కాదని పేర్కొన్నారు. రైతు కూలీలకు సైతం రైతులకు అందించే విధంగానే నెలకు 1000 రూపాయల చొప్పున సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని పేర్కొన్నారు. నిండు అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రతి సవాలు చేసిన వ్యక్తిని అని తాను అసెంబ్లీలో మాట్లాడినప్పుడు ఏ ఒక్క ప్రతిపక్ష ఎమ్మెల్యే సమాధానం చెప్పలేదని తాను ఉన్నదే రైతుల ప్రజల సేవ చేసేందుకుకనీ ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మినుపల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, వెగోలం అబ్బయ్య గౌడ్ చిలుక సతీష్,, మేకల పోచలు అన్నమనేని కొండల్ రావు సాగర్ రావు ,బ్యాంకు అధికారు లు, సుల్తానాబాద్ చిన్నకల్వల సింగల్ విండో డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులను అభినందించిన ఏసిపి శ్రీనివాస్ జి



**జమ్మికుంట, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి**

హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో గల 2136 కేసులను లోక్ అదాలత్ లో పరిష్కారానికి కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని రెండువేల పైచిలుకు కేసులను సంబంధిత వ్యక్తులతో మాట్లాడి లోక్ అదాలత్ కు వారిని తీసుకువెళ్లి ఆ కేసుల పరిష్కారానికి పోలీసులు తమ మీద బాధ్యత వేసుకొని పనిచేశారన్నారు. సిడిఓ లా పనితీరు బేష్ అని కితాబిచ్చారు. ఇదే పనితీరును పోలీసులు శాంతి భద్రతల విషయంలో కూడా ఉండాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడేదే లేదని, వాటికి భంగం కలిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐ వరగంటి రవి, జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, సిహెచ్ తిరుపతి, తోట తిరుపతి తో పాటు కోర్టు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శిక్షణ పొందిన అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వుల అందజేత

**రామగిరి, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి**

అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి. లో 48 రోజుల శిక్షణ పూర్తయిన డిపెండెంట్లకు సోమవారం జి.ఎం.కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు పోస్టింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహిస్తూ మీకు ఈ ఉద్యోగం చేయడానికి అవకాశం కల్పించిన మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు. విధులకు క్రమం తప్పకుండా హాజరవుతూ, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి ముమ్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



ఎస్వోటుజిఎం బి.సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ విభాగాధిపతి రాజేంద్ర ప్రసాద్, ఎంవిటిసి మేనేజర్ మల్లన్న, జూనియర్ అసిస్టెంట్ క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు




**వీణవంక, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి**

వీణవంక మండలనికి నూతనంగా తహసీల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన గుర్రం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా మండల కాంగ్రెస్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్, ఆధ్వర్యంలో నాయకులంతా కలిసి శాలువాతో సత్కరించి నూతనంగా మండలానికి తాసిల్దార్ గా వచ్చిన గుర్రం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి కొమురయ్య, నల్ల కొండల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, కట్కూరి ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతిరెడ్డి, నాయకులు కంకణాల జగదీష్ రెడ్డి, నాగిడి రాంరెడ్డి, కండే మహేందర్, కొలిపాక మల్లయ్య, గెల్లు కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్రవంతి జూనియర్ కళాశాలలో ముందస్తు బతకమ్మ సంబరాలు

## ప్రకృతిని పూజించే బతుకమ్మ పండుగ





**జమ్మికుంట, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి**

జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు... విద్యార్థినిలు, అధ్యాపకులు బతుకమ్మలతో ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత ఉన్నాయని అన్నారు...ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అని, తొమ్మిది రోజులు తొమ్మిది రకాల ప్రసాదాలతో పూజిస్తూ, తీరొక్క పూలతో పూజిస్తారని అన్నారు.. ప్రేమానురాగాలకు ప్రతీక అని, ఆడపడుచులకు అతి పెద్ద పండుగ బతుకు పండగ అని అభివర్ణించారు. మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు, కళాశాల డైరెక్టర్లు కొండ విజయ్, రహమాన్ ఖాన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి**

సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం రానున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ మెదక్, జిల్లాల పరిధిలో ఉన్న పట్టభద్రులను, నిరుద్యోగులను ఉపాధ్యాయులను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలంటూ విస్తృతం గా ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టుభద్రుల ఎన్నికల బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి తెలంగాణ మెడికల్ కౌన్సిలర్ మెంబర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్ సుల్తానాబాద్ జూనియర్ కళాశాల వాకర్ అసోసియేషన్ వాకర్స్, క్రీడాకారుల తో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు వినియోగించుకోవాలని బుధవారం నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుందని ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు డాక్టర్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు టీ.జి.ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసును ఛేదించిన పోలీస్ అధికారులకు నగదు రివార్డు

## హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ



**జమ్మికుంట, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి**

ఇటీవల హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లడంతో ఒక వ్యక్తి మృతి చెందిన విషయం విధితమే. ప్రమాదానికి సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసులు తమ చాకచక్యంతో కేసును చేదించారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆదేశాల మేరకు టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సై యూనస్ అహ్మద్ అలీ తన బృందంతో విచారణ ప్రారంభించారు. సాంకేతిక టెక్నాలజీ ఉపయోగించి యాక్సిడెంట్ చేసిన లారీ కోసం పలు ప్రాంతాలు గాలించిన పోలీసులకు చివరకు నిర్మల్ సమీపంలో లారీ ఉన్నట్టు గుర్తించి లారీని ట్రేస్ చేసి పట్టుకున్నారు. కేసును సవాల్ గా తీసుకున్న పోలీసులు ప్రమదం జరిగిన కొన్ని రోజులకే చేదించారు. దీనిపై హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఎస్సై యూనస్ అహ్మద్ అలీతో పాటు హెడ్ కానిస్టేబుల్ సంపత్, హోంగార్డ్ రవిని అభినందించారు. వీరికి తన చేతుల మీదుగా నగదు రివార్డును కూడా అందజేసి అభినందించారు.



## గంట మోహన్ రెడ్డికీ మున్సిపల్ చైర్మన్ నివాళి



రామగిరి, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి

మండలలోనింకల్వచర్ల గ్రామం చెందిన ఉమ్మడి కమాన్పూర్ మండల మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి తండ్రి గంట మోహన్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రామా సురేష్ రెడ్డి హాజరై మోహన్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, కాంట్రాక్టర్ దేవేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమలో రొమ్ము క్యాన్సర్ పై ఉచిత స్క్రీనింగ్,అవగాహన శిబిరం

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి

నగునూర్ ప్రతిమ ఆసుపత్రిలో అక్టోబర్ 1 నుండి 31 వరకు రొమ్ము క్యాన్సర్ పై ఉచిత స్క్రీనింగ్,అవగాహన శిబిరం నిర్వహిస్తున్నట్లు జనరల్ సర్జరి హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ ఆరుణ్ కతారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు,ప్రతిరోజు ఉదయం 10గంటల నుండి సాయత్రం 4వరకు పేషెంట్లను చూడడం జరుగుతుందని పేర్కొన్నారు,రొమ్ములో గడ్డలు.చనుమునల నుంచిద్రవాల స్రవించడం,వెను తిరిగిన చను మొనలు,ఎర్రగా కందినట్టుగా అయి వుండడం రొమ్ములు గట్టిపడడం ఈ లక్షణాలు కలిగిన వారు వెంటనే శిబిరంలో పాల్గొని టెస్టులు చేయించుకోవాలన్నారు,ఈ క్యాంపులో డాక్టర్ కన్సల్టేషన్.రొమ్ము పరీక్ష.రొమ్ము స్క్రీనింగ్,అల్ట్రాసౌండ్ పరీక్షలు ఉచితంగా ఉంటాయని ప్రతి మహిళా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



ముత్తారం, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి

సోమవారం రోజు ముత్తారం మండల కేంద్రంలో పరుపాటి వీరారెడ్డి, రవీందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి పరుపాటి రాధమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరమార్శించి రాధమ్మ ఫోటోకు నివాళులర్పించరు మాజీ ఎమ్మెల్యేపుట్ట మధుకర్ తో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్ రావు, మాజీ పీఎస్సీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి,మాజీ సర్పంచ్ నూనె కుమార్ పాల్గొని పరమాశించారు, ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ అభ్యర్థి విస్తృత ప్రచారం

సుల్తానాబాద్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి


సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం రానున్న కరీంనగర్, ఆదిలాబాద్,నిజామాబాద్ మెదక్, జిల్లాల పరిధిలో ఉన్న పట్టభద్రులను, నిరుద్యోగులను ఉపాధ్యాయులను కలిసి రానున్న పట్టుభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలంటూ విస్తృతం గా ప్రచారం నిర్వహిస్తున్నారు.పట్టుభద్రుల ఎన్నికల బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి తెలంగాణ మెడికల్ కౌన్సిలర్ మెంబర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్ సుల్తానాబాద్ జూనియర్ కళాశాల వాకర్ అసోసియేషన్ వాకర్స్,క్రీడాకారుల తో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు వినియోగించుకోవాలని బుధవారం నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుందని ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు డాక్టర్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు టీ.జి.ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు ఇచ్చిన హామీ కోసం ధర్నా చౌక్ వద్ద

# డాక్టర్ బోగా శ్రావణి బీజేపీ నాయకుల నిరసన దీక్ష

**రైతులకు ఇచ్చిన హామీ కోసం ధర్నా చౌక్ వద్ద డాక్టర్ బోగా శ్రావణి బీజేపీ నాయకుల సాధన దీక్ష**

కరీంనగర్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి




రైతులకు ఇచ్చిన హామీలను పక్కకు పెట్టి, రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా, తెలంగాణ బిజెపి ప్రజాప్రతినిధులంతా కలిసి హైదరాబాద్ ఇందిరా పార్క్, ధర్నా చౌక్ వద్ద 24 గంటల రైతు హామీల సాధన దీక్ష కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలియజేయడం జరిగింది.ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని వద్దాం .రైతులకు అండగా నిలబడదాం. అని రైతు లేనిదీ రాజ్యం లేదు అని రైతును అరిగోశపెట్టినా ఏ ప్రభుత్వం బాగుపడలేదని ఎంపీ అరవింద్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ పార్లమెంట్ సభ్యులు మరియు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ప్రజాప్రతినిధులు రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొనన్నారు..ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ పార్లమెంట్ సభ్యులు మరియు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ప్రజాప్రతినిధులు రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొనన్నారు.



# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక





కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి.

రాష్ట్రస్థాయి 53వ హ్యాండ్ బాల్ పోటీలకు సోమవారం అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ మెన్,ఉమెన్స్ సెలెక్షన్స్ ట్రైల్స్ లో క్రీడాకారులు ఎంపికైనట్లు కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్ రావు,కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మోడెం సురేష్ హాజరై క్రీడలను ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలెక్షన్స్ ట్రైల్స్ లో సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఎంపికైన క్రీడాకారులకు వచ్చే నెల 9 నుండి 11వరకు రంగారెడ్డిలో జరిగే 53వ రాష్ట్రస్థాయి హ్యాండ్బాల్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందన్నారు,క్రీడల్లో రాణిస్తే క్రీడాకారుల భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి నామిలకొండ ప్రభాకర్,హ్యాండ్బాల్ కోచ్ మూల వెంకటేష్,దాసరి మల్లేష్,పెద్దపల్లి సురేందర్,సిరిసిల్ల కృష్ణహరి, పీడీ,పీఈటీలు రాజు,తిరుమలేష్ విజయ్,సూర్య,అమర్ సాయి,శివాజీ,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# లోటస్ పాండ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు





జమ్మికుంట, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి

జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు హాజరై పాఠశాలలో దుర్గ మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పిన పండుగ బతుకమ్మ పండగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ సాంస్కృతి సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలన్నారు. బొడ్డెమ్మ ఆరంభం నుండి దుర్గాష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆడపడుచులు ఎంతో ఇష్టంగా అడుకుంటారని అన్నారు... బతుకమ్మకు అత్యంత ప్రీతికరమైనటువంటి గౌరీ మాతను గుమ్మడి పూలతో తయారుచేసి అమ్మవారి కృపమ పరిహారానికి జరుపుకుంటారని తెలిపారు...గ్రామాల్లో,పట్టణాల్లో దొరికే అన్నిరకాల పూలతో అం దంగా బతుకమ్మలు పేర్చి దుర్గామాత పాటలతో ఆటలాడుతూ తొమ్మిది రోజు లు పూజిస్తారని అన్నారు..ప్రతి ఏటా ముందస్తు గా పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాస్ రావు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సత్కారం

*కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:*




కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ లో ముగ్గురు ఏఎస్సైలు మహమ్మద్ యూసఫ్ షరీఫ్,బి. మల్లయ్య, యం.లక్ష్మయ్యలు సోమవారం పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మినారాయణ హాజరై పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పూలమాలవేసి,శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు,అనంతరం అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు,ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు.ఇంత కాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నా రు.పదవీ విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్,రిజర్వు ఎస్సై తిరుపతి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు నమోదు

**పట్టణ సీఐ వరగంటి రవి**

*జమ్మికుంట, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి*



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఆంజనేయస్వామి ఆలయ స్వామిపంలో సోమవారం ఉదయం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకుని విచారించగా వారిపై దృష్టిగా ప్రవర్తించి పోలీసుల సెల్ఫోన్ తోపాటు వారి ద్విచక్ర వాహన తాళంచెవి లాక్కున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి తిరుపతి అలియాస్ వెంకటేష్ అనే వ్యక్తి సోమవారం ఉదయం సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి హనుమాన్ టెంపుల్ సందులో ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నాడని విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాస్ హోంగార్డు జలీల్ వీరిని ఆపి వివరాలు అడగగా పోలీస్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా వారి విధి నిర్వహణను అడ్డుకున్నందుకు వెంకటేష్ పై కానిస్టేబుల్ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. గతంలో కూడా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న కొంతమంది వ్యక్తులు గతంలో పోలీసులపై దురుసు గా ప్రవర్తిస్తే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందని అయినప్పటికీ వీరిలో మార్పు రావడంలేదని ఇకపై ఇలాంటి చర్యలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు.

**అక్రమ ఇసుక రవాణా చేసిన నలుగురు టిప్పర్ యజమానులపై కేసు నమోదు...**

జమ్మికుంట మండలం శంబునిపల్లి గ్రామ శివారులో అక్రమంగా టిప్పర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న నలుగురు డ్రైవర్లు, ఓనర్ల పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఈనెల 26వ తేదీన ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మానేరు పరివాహక ప్రాంతం నుండి టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ డ్రైవర్లు జమ్మికుంట పట్టణ ఎస్ఐ జే ఆరోగ్యం ను చూసి పారిపోగా ఆదివారం వావిలాల గ్రామ శివారులో గల పోచమ్మ గుడి దగ్గర అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అదుపులోకి తీసుకున్న డ్రైవర్లు, ఓనర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రామంచ కిషన్ గ్రామం అనంత సాగర్ కందుకూరి సాయి కృష్ణ ఎల్కతుర్తి,గంగారపు రాజేందర్ అనంత సాగర్, ఎం కుమారస్వామి పర్వతగిరి, నిమ్మల రాజగోపాల్ రావు దుభ్యాల గ్రామస్తుడు నైనరీ (దుబ్బ) రమేష్ గ్రామం శంభునిపల్లి, చింతల మహేందర్ శంబునిపల్లి అనే ఏడుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు ఎవరికైనా తెలిస్తే వెంటనే జమ్మికుంట పోలీసులకు కానీ ఉన్నతాధికార్ల కు సమాచారం అందించాలని సిఐ తెలిపారు.

# కోరుట్లతో పాటు జిల్లాలో హైడ్రా అమలు చేయాలని కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి కి ధన్యవాదాలు


**– ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

*కోరుట్ల, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి*




జలాశయాలు చెరువులు కుంటలు అక్రమించుకొని ఎఫ్టిఎల్ మరియు బఫార్ జోన్లలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఆక్రమ నిర్మాణాల వల్ల పర్యావరణానికి నీటి నిల్వలకు విఘాతం ఏర్పడుతూ నీటి ప్రవాహానికి అటంకాలు కలగడమే కాకుండా దిగువ ప్రాంతాలు ముంపుకు గురి అవుతూ జన జీవనానికి ప్రమాదాలు సంభవిస్తున్న పరిస్థితులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన హైడ్రా చట్టాన్ని కోరుట్లతో పాటు జిల్లాలో అమలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ను మరియు సంబంధిత శాఖల అధికారులకు లేఖల ద్వారా కోరిన పట్టబద్రుల ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి ని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం లు ధన్యవాదాలు తెలిపారు.సోమవారం కోరుట్ల సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయ ఆవరణలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ధన్యవాదాలు తీర్మానం చేసి తను పంపిన లేఖలను కోరుట్ల తహశీల్దార్ ఇట్యాల కిషన్,ఆర్డీవో డిఎఒ రాజమణి,ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వర్లకు అందించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ చెరువులు కుంటలు గొలుసు కట్టు కాలువలను రక్షించాలని శనివారం ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ లను కలిసి విజ్ఞప్తి చేసినందుకు స్పందించిన పెద్దలు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, కోరుట్ల ఆర్డీవో, తహశీల్దార్, ఇరిగేషన్ ఇ ఇ మేట్పల్లి ను కోరుట్ల పట్టణంలోని తాళ్లచెరువు, మద్దెలచెరువు, కంచెర కుంట ఎఫ్టిఎల్ మరియు బఫార్ జోన్లు, నీటి ప్రవాహ కాలువల పరిధిలో ఆక్రమ నిర్మాణాల చేస్తు మట్టి నింపడం వల్ల భూగర్భజలాలు అడుగంటుతున్నయాని ప్రజలకు, రైతులకు ముఖ్యంగా చేపల వృత్తి పై ఆదారపడి జీవిస్తున్న మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతారని అందుకే హైడ్రా అమలు చేయాలని ఎఫ్టిఎల్, బఫార్ జోన్లు గుర్తించి ఆక్రమణలు తొలిగించాలని లేఖలో అధికారులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరినట్లు పేట భాస్కర్ తెలిపారు. ఇకనైనా ప్రజలు అప్రమత్తంగా వుండాలని భూములు కోనుగోలు చేసేటప్పుడు అవి ఎలాంటి భూములో తెలుసుకోవాలని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల్లో స్థిరపడెందుకు అంతో ఇంతో డబ్బులు కూడ బెట్టుకొని కొందరు, స్థిర ఆస్తులు అమ్ముకొని కోనుగోలు చేసేవారు కొందరు రియల్టర్లు చేప్పే మాయమాటలను నమ్మి మోసపోతున్నారని అలాంటి వారిని ప్రభుత్వం అదుకోవాలని పేట భాస్కర్ కోరారు.ఈసమావేశంలో ఫోరమ్ నాయకులు రామిల్ల రాంబాబు, ఆలీ నవాబ్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జుంబర్తి రమేష్, ఎన్ఎచ్ఎఫ్ అధ్యక్షులు షాహిద్ మహ్మద్ షేక్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఇల్లుటపు గంగానర్సయ్య, కూనరపు దర్మేష్, దేశవేని రవి, లక్ష్మీ నారాయణ, హన్మంతు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించిన కోల్ కంట్రోలర్ అధికారి



*రామగిరి, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి*

సింగరేణి సంస్థ కార్పొరేట్ కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్ విభాగ అధికారి డివి.సుబ్రహ్మణ్యం సోమవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు తోపాటు ఇతర అధికారులతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి గని 3వ సీమ్ కు సంబంధించిన వివిధ పనుల అనుమతులు, ఇతర అంశాలపై చర్చించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు వెలికితీతే లక్ష్యంగా పనిచేయలనీ సూచించారు.

## మాజీ ఎంపీటీసీ ఆవాల మణెమ్మ సంతాప సభలో జీవి






*వీణవంక, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి*

వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు ఆవాల హరిబాబు నానమ్మ మాజీ ఎంపిటిసి ఆవాల మణేమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు సోమవారం సంతాప సభ ఏర్పాటు చేయగా బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారు మాట్లాడుతూ ఎంపీటీసీగా గ్రామానికి సేవ చేశారని వారి సేవలను కొనియాడారు.వారి కుటుంబ సభ్యులు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారనీ అన్నారు. సంతాప సభలో కళాకారులు వారి పాటలతో ఆకట్టుకున్నారు.వీరి వెంట మాజీ ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి,మాజీ జెడ్పిటిసి వనమాల సాధవరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రామగుండం రాజ్ కుమార్,కాసర్ల సుధాకర్, కళాకారులు రామంచ భరత్, ఆనంద్,పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.